
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 28 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# నా బలం, బలగం తెదేపా

కడప

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ.. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం.. టీడీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు. ఇంతవరకు జరిగిన అన్ని మహానాడుల కంటే కడప మహానాడు ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ ఉంటుందని, రానున్న 40 ఏళ్లకు ప్రణాళికలు రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని తుదముట్టించిన పార్టీ టీడీపీ అన్నారు. గత ఐదేళ్లు ఏపీలో శాంతిభద్రతలు లేవని, వైసీపీ హయాంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం" అని చంద్రబాబు అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ - మిగతా3లో





# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన



- టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ.
- చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు
- సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు
- రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్టులు ఇద్దాం: వైఎస్ జగన్
- రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది
- తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు.
- చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్

అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు

తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంపై, ఆ పార్టీ అధినేత చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బుధవారం పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీలో బాబు సర్కార్ ఎన్నికల హామీల అమలును ప్రశ్నించారాయన. టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ. మహానాడు పెద్ద డ్రామా. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది?. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు చెప్పి, ఎక్కువ పరిష్కారాలు పొందిన వాళ్లు టీడీపీ వాళ్లే. ఎమ్మెల్యేలు వద్దన్నా.. వారికి మనం మంచి చేశాం. కానీ, - మిగతా3లో

# అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

- రాజ్ కెసిరెడ్డిని ప్రశ్నించిన ఈడీ
- సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం.
- ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు



అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ

మద్యం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. ఇవాళ ఉదయం 10 నుంచి సాయత్రం 5గంటల వరకు ఈడీ అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని - మిగతా3లో

# పేదల సేవలో అంకితమైన ఆర్డీటికు కేంద్రం సహకారం అవసరం

- ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ అనుమతిని వెంటనే ఇవ్వాలి
- అనంతకు విశేష సేవలు అందించారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు విజ్ఞప్తి
- మంత్రి సత్యకుమార్ యాదవ్



VicenteFerrer
Rural Development Trust

అంకుశం న్యూస్ అనంతపురం మే 28

గత 55 సంవత్సరాలకు పైగా అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల దళితుల సంక్షేమమే లక్ష్యంగా విద్యా వైద్య క్రీడారంగంలో విశేష సేవలు అందిస్తున్న అనంతపురం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కి కేంద్రం సహకారం కావాలని వెంటనే ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ కొనసాగించాలని అందుకు సంబంధించిన మద్దతు కావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు విజ్ఞప్తి చేశారు అనంతపురం జిల్లాకు గర్వకారణమైన ఆర్డిటిభవితవ్యంపై కేంద్రానికి విజ్ఞప్తి.

**55 ఏళ్ల సేవా పరంపరకు కొనసాగింపు కావాలి – ఆర్డిటికి మద్దతు కోరిన మంత్రి సత్యకుమార్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం నాడు న్యూఢిల్లీలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై - మిగతా2లో

# 14 పంటలకు ఎంఎస్‌పీ పెంపు

- బద్వేల్–నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి కేంద్రం ఆమోదం
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.
- బద్వేల్–నెల్లూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు ఆమోదం



# చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నారు. దీనికి వడ్డీ సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారు” అని జగన్ అన్నారు.

చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు. 143 హామీలను పూర్తిగా పక్కనపెట్టారు. చిన్నహామీ అయిన ఉచిత బస్సుకోసం కూడా ప్రజలు ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సిలెండర్లు కూడా సరిగ్గా ఇవ్వలేకపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయి. సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వంలో అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. చదివించలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఆరోగ్య శ్రీనికూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదు. ధాన్యానికి కనీస మద్దతు ధరే కాదు, జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.10వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో.. పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు ధరలు రాడంలేదు. రైతు బతుకు దళారీ పాలయ్యింది:ఏడాది కాలంలో ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వలేకపోయారు. ఉన్న ఉద్యోగాలూ పీకేస్తున్నారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు, 15వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్లు, రేషన్ వాహనాల మీద ఆధారపడ్డ 20వేల మంది ఇలా మొత్తంగా 3లక్షల ఉద్యోగాలను తీసేశారు. మన పాలనలో ఉద్యోగస్తుల్లో చంద్రబాబు విషం నింపారు. ఇప్పుడు ఒక్కరికీ ఐఆర్ ఇచ్చిన పాపాన పోలేదు, పీఆర్సీ లేదు. మూడు డీఏలు పెండింగ్, బకాయిలు పెండింగ్. చంద్రబాబును ఎందుకు తెచ్చుకున్నామని ఉద్యోగులు తలపట్టుకుంటున్నారు. ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్జ్, రాజధాని పనులు.. లిక్కర్ ఇలా దేన్నీ వదలకుండా దోచేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో మనం రూ.2.73లక్షల కోట్లు డీబీటీ చేశాం. జగన్ చేశాడు, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు. మరణం తర్వాత ప్రతి ఇంట్లో నేను బతికే ఉండాలని ఆశపడ్డాను. అందుకే నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోగలిగాను. కానీ చంద్రబాబు బటన్ నొక్కడంలేదు, దోచేసుకోవడం, దోచేసినది పంచేసుకోవడం చేస్తున్నాడు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాలు కూడా తగ్గిపోయాయి. దేశం మొత్తం 11 శాతం పెరిగితే.. మనకు 3శాతం పెరిగాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది” అని జగన్ అన్నారు.

రాసిపెట్టుకోండి.. రిటర్న్ గిఫ్టులు ఇద్దాం: వైఎస్ జగన్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భేటీలో.. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరులో హత్యలు జరిగాయి. హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు. టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు మన పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లిమీద కేసులు పెట్టారు.

ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రిని కాకాణిని అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారు. ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోంది అని అన్నారాయన.

రిటర్న్ గిఫ్ట్ తప్పదు

ఈ సారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీ సమా రిటర్న్ గిఫ్టులు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించనవారినికూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానిక వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది” అని జగన్ అన్నారు.

చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన: వైఎస్ జగన్

ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదని, కానీ కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి(%ూ ఝఝుఅ వీశీష్ట్రుఅ =వ.ం.ఎ%) అన్నారు. బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ఆయన.. కీలక వ్యాఖ్యలు చేశారు. “రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మీ అందరికీ తెలిసిందే. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మన హయాంలో.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టుగా చేశాం. 99శాతం హామీలను అమలు చేశాం. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశాం.కానీ, చంద్రబాబుది(%జష్ట్రుఅనతీఝుఎబ%) దౌర్భాగ్యపు పాలన. తాను ప్రానిధ్యం వహిస్తున్న కుప్పం నుంచే చంద్రబాబు అరాచకాలను ప్రోత్సహించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మన పార్టీల్లో చిన్న చిన్న పదవుల్లో ఉన్నవారు చంద్రబాబు కుట్రలకు తలొగ్గక విలువలు చాటారు. అందుకు మీ అందరికీ హ్యాట్సాఫ్ చెప్తున్నా.ప్రజలకు మనం చేసిన మంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు మంచి చేశామన్న తృప్తి మనకు ఉంది. వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%)కి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి పలానా వైఎస్సార్‌సీపీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా?. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారు” అని జగన్ అన్నారు.

# మహానాడులో అంతా చినబాబుదే

**కడప :** కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహనాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు.

పదవులు తెచ్చే వేదిక

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్ది తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకి చెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ హయాంలో మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి వారు కూడా టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

## కడప గడపలో పట్టు కోసం ప్లాన్

**కడప :** పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధమైంది. కడప జిల్లాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మహానాడు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నగరం ఎటుచూసినా పసుపే కనిపిస్తోంది. 250 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ఈసారి కడపలో మహానాడు నిర్వహణకు ఒక ప్రత్యేకత ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి కడపలో మహానాడును నిర్వహించడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఆలోచన చేసింది మాత్రం ఒకే ఒకరు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీకి చిరస్మరణీయమైన గుర్తుగా ప్రత్యర్థి అడ్డాలో మహానాడును నిర్వహిద్దామని యువనేత నారా లోకేష్ ప్రతిపాదన చేశారు. రాయలసీమ.. అందునా వైఎస్ కుటుంబ అడ్డా కావడంతో ఎన్నెన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నారా లోకేష్ ప్రతిపాదనకు జై కొట్టింది టీడీపీ హై కమాండ్. లోకేష్ ప్రతిపాదనకు పార్టీ శ్రేణుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. దాని ఫలితమే పసుపుమయమైన కడన నగరం. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.నారా లోకేష్ ఒక నాయకుడే అని ఎద్దేవా చేసిన వారు ఉన్నారు. ఆయనకు అంత సీన్ లేదులే అని ఎగతాళి చేశారు. రాజకీయంగా పనికి రారంటూ ముద్ర వేశారు. వ్యక్తిత్వ హనానికి పాల్పడ్డారు .బాడీ షేమింగ్ పై మాట్లాడిన వారు ఉన్నారు. నారా లోకేష్ ను టార్గెట్ చేసుకోవడానికి వందలాది సోషల్ మీడియా సైన్యం.. అంతకు మించి నేతల గణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండేది. కానీ అన్నింటినీ అధిగమించారు. సవాళ్లను ఎదుర్కొన్నారు. తనను తాను నిరూపించుకున్నారు. సుదీర్ఘ కాలం పాదయాత్ర చేశారు. రాళ్లను పూలుగా మార్చుకొని నిలబడ్డారు. పోయిన చోటే వెతుక్కొని పోరాటం చేసి అనుకున్నది సాధించారు. అయితే 2014 నుంచి 2019 మధ్య లోకేష్ అలుపెరగకుండా శ్రమించారు. అన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీని ఏకతాటిపైకి తేగలిగారు. పార్టీని కష్టకాలంలో తన పాదయాత్రతో నిలబెట్టారు. తండ్రి చంద్రబాబు అరెస్టుతో పార్టీని నిర్వీర్యం చేయాలన్న ప్రత్యర్థి అంచనాలను తారుమారు చేశారు. ఏకంగా ప్రత్యర్థి ఇలాకాలో టీడీపీ కూటమి విజయాన్ని శాసించారు. దానిని దశాబ్దాల కాలం సుస్థిరం చేసుకునేందుకే కడపలో మహానాడు నిర్వహించాలని ప్రతిపాదన చేశారు లోకేష్. దానికి పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో రెట్టింపు ఉత్సాహంతో ఇప్పుడు కడపలో మహానాడు మూడు రోజుల పాటు జరగనుంది.రాయలసీమ అంటే వైఎస్సార్ కాంగ్రెస్.. వైఎస్సార్ కాంగ్రెస్ అంటే రాయలసీమ అన్నట్టు పరిస్థితి ఉండేది. అంతలా ఉండేది ప్రాంతీయ అభిమానం. 2014 ఎన్నికల్లో రాయలసీమలో వైఎస్సార్ కాంగ్రెస్ దే పైచేయి. టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ స్థానాలు సాధించింది. 2019లో అయితే వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలక్రిష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాయలసీమపై ఫోకస్ పెంచారు లోకేష్. తన సుదీర్ఘ పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించారు. దారిపొడవునా వైసీపీ ప్రభుత్వంతో పాటు శ్రేణుల నుంచి అభ్యంతరాలు, ప్రతిఘటనలు ఎదురైనా బలంగా నిలబడ్డారు. వివాద రహితంగా, గాంధేయవాదంతో తాను పాదయాత్రను పూర్తిచేశారు. ప్రజలతో మమేకమయ్యారు. పాదయాత్రకు ఎదురైన అడ్డంకులను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమ స్వరూపమే మారిపోతుందని హామీ ఇచ్చారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో రాయలసీమకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు.

## పేదల సేవలో అంకితమైన ఆర్డిటి కు కేంద్రం సహకారం అవసరం -

-మొదటిపేజీ తరువాయి

చర్చించారు. ఈ సందర్భంగా, అనంతపురం జిల్లా కేంద్రంగా గత 55 సంవత్సరాలుగా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి గురించి ప్రస్తావించిన సత్య కుమార్ గారు, ఈ సంస్థకు సంబంధించి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ ఆక్ట్ ఎఫ్ సి ఆర్ ఏ (%ఖీజ=ూ%) నమోదు పునరుద్ధరణ విషయంలో కేంద్రం సహకారం అవసరమని విజ్ఞప్తి చేశారు. ఆర్ డి టి సంస్థ, వైద్య సేవలు, విద్య, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో వేలాది గ్రామాలకు సేవలందిస్తూ అనేకమంది జీవితాల్లో వెలుగు నింపిన ఒక మహత్తరమైన సామాజిక సంస్థగా పేరుపొందింది. దేశవ్యాప్తంగా నూతన పారదర్శక విధానాలతో ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వంలో కూడా అటువంటి సేవా సంస్థలు మరింత బలోపేతం కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని మంత్రి గారు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు, సత్య కుమార్ వినతిని సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖలతో సంప్రదించి అవసరమైన సహకారం అందించేందుకు హామీ ఇచ్చారు. ఆయన ఆర్డిటివంటి విశ్వసనీయ సంస్థలు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు.

## నా బలం, బలగం తెదేపా





-మొదటిపేజీ తరువాయి

చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం..**

బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు.

**చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు..**

175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం
రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తాం
జాతీయ రహదారులకు రూ.1.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం
రాష్ట్రంలో 24వేల కిలోమీటర్ల మేర గ్రామాల్లో రోడ్లు వేశాం
రాబోయే రోజుల్లో ఉండేది ఒకే ఇజం.. అదే టూరిజం. పర్యాటకం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు
గండికోటలో ఏడాదిలో కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తాం
తల్లికి వందనం ఇచ్చి ఆడబిడ్డల రుణం తీర్చుకుంటా
ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
వంట గ్యాస్ డబ్బులు నాలుగు నెలలకోసారి ఖాతాల్లో జమ
రూ.9వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం. 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
కడప స్టీల్ ప్లాంట్ ద్వారా 3వేల మందికి ఉపాధి అవకాశాలు

## అంతిమ లబ్ధిదారునికి నగదు ఎలా చేరవేశారు?

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. ఇద్దరు ఈడీ అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు రాబట్టారు. సుమారు 100 ప్రశ్నలు అడిగి స్టేట్ మెంట్ రికార్డ్ చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్ వర్క్ ద్వారా కమీషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలు వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మద్యం స్కామ్‌లో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.

## తూర్పుగోదావరి జనసేనకు ఇచ్చేశారా...

**రాజమండ్రి :** తూర్పుగోదావరి జిల్లా కాపు సామాజికవర్గం నేతలు టీడీపీలో ఉంటే వారికి భవిష్యత్ లోనూ పదవులు కష్టమేనా? అంటే అవుననే అనిపిస్తుంది. ఎందుకంటే తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలకు ఈసారి కేబినెట్ లో స్థానం దక్కలేదు. కాపులు అంటే జనసేన అని ముద్రపడిపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా టీడీపీ కోసం పనిచేస్తున్న కాపు నేతలు ఈసారి పదవులు లేకుండా పోవడానికి జనసేన కారణమని చెప్పక తప్పదు. ఎందుకంటే మంత్రివర్గం కూర్పులో కాపు సామాజికవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. అందులో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిమ్మల రామానాయుడు, నెల్లూరుకు చెందిన నారాయణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడులకు మాత్రమే దక్కాయి. వాసంశెట్టి సుభాష్ కు లభించినా శెట్టి బలిజ కావడంతో కాపులు పరిగణనలోకి తీసుకోరు తూర్పు గోదావరి జిల్లా టీడీపీలో సీనియర్ నేతలు లేరంటే లేరని కాదు. చాలా మంది ఉన్నారు. నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వేగేళ్ల జోగేశ్వరరావు వంటి వారు ఉన్నప్పటికీ వారికి మంత్రి పదవులు దక్కలేదు. జనసేనకు చెందిన పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ వంటి వారికి పదవులు లభించడంతో ఇక టీడీపీలో కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు ఇవ్వలేకపోయారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ తూర్పు గోదావరి జిల్లాలో జనసేనలో ఉన్న కాపు నేతలకే ప్రాధాన్యత దక్కుతుండటంతో కొంత టీడీపీ నేతల్లో అసహనం వ్యక్తమవుతుంది. టీడీపీలో కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం తమకు పదవులు రావని నేతలు డిసైడ్ అయ్యారు.

## నిజమైన, నిస్వార్థపూరిత
# కార్యకర్తలే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం

– ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి వర్యులు, ఉభయ గోదావరి జిల్లాలు రీజనల్ కో ఆర్డినేటర్ బొత్సా సత్యనారాయణ



**అంకుశం ప్రతినిధివిజయనగరం, మే 28:** వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు YS జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులుగా వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, జిల్లా బూత్ కమిటీ విభాగం అధ్యక్షులుగా బుర్లె నరేష్, మేధావివర్గం విభాగం అధ్యక్షులుగా కొంచాడ శ్రీనివాసరావు, సోషల్ మీడియా అధ్యక్షులుగా యలకల వాసు నాయుడు నియమింపబడ్డ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి వర్యులు బొత్సా సత్యనారాయణ గారిని కలసి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. మాపై నమ్మకంతో ఈపదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ మీ సహాయసహకారాలతో రానున్న రోజుల్లో అందర్నీ కలుపుకుని పార్టీని మరింత పటిష్టంగా తయారుచేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి వర్యులు బొత్సా సత్యనారాయణ గారు మాట్లాడుతూ సమిష్టి కృషితో పార్టీను మరింత బలోపేతం చేద్దామని, వైయస్సార్ సీపీలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ సమిష్టిగా పని చేసి పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తలపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. ఎన్నడూ లేని విధంగా క్షేత్ర స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పార్టీ అధినాయకత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా విజయనగరం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) క్షేత్ర స్థాయిలో పార్టీను బలోపేతం చేయడం పట్ల దృష్టి పెట్టారని, ఆది నుండి పార్టీకు సేవలందిస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తిస్తూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారు. పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కలిపిస్తూ అండగా ఉంటామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ను గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## రాష్ట్రంలో మద్యం బెల్ట్ షాప్ లను, పర్మిట్ రూంలను బంద్ చేయాలి

రాత్రి సమయంలో 8గంటలకే మద్యం షాప్ల బంద్ చేయాలని..

డా. పోతుల నాగరాజు




**అంకుశం న్యూస్ అనంతపురం మే 28:** రాష్టంలో గ్రామీణ ప్రాంతాలలో మద్యం బెల్ట్ షాప్ ల వలన అనేక సమస్యలు ఉత్పన్న మవుతూ ఘర్షణలకు, రోగాలకు, కారణం అవుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న ఆగాయిత్యాలకు, ఆడ పిల్లల మీద జరిగే హత్య చారాలకు, మహిళల మీద జరుగుతున్న దాడులకు, జరుగుతున్నాయని వెంటనే మద్యం షాపులు బెల్ట్ షాపులు పర్మిట్ రూములను రద్దు చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతులనాగరాజు డిమాండ్ చేశారు ప్రజల ఆరోగ్యం ను కాపాడే బాధ్యత తీసుకొని, ప్రజల కు ఇబ్బంది కలిగించే కల్తీ మద్యం, చీఫ్ లిక్కర్, 24గంటలు మద్యం అందుబాటులో ఉండే ఈ బెల్ట్ షాప్ లు కాబట్టి వీటిని వెంటనే రద్దు చెయాలని, అదే విదంగా మద్యం షాప్ లు కూడా చాలా వరకు రాత్రి 12 గంటల వరకు నడుపుతూ ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా,రహదారుల ప్రమాదాలు జరగడానికి కారణం అవుతున్నాయి. నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు ప్రధాన రహదారులకు సమీపంలో ఉండడము వలన జరుగుతున్నాయి. కావున వీటిని రాత్రి 8 గంటలకే బంద్ చేయడానికి పోలీస్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని, పోతుల నాగరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేశారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

– : యోగా మాసాన్ని విజయవంతం చేయాలి

– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,






**అంకుశం న్యూస్ అనంతపురం, మే 28 :** రోజు యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని చెరువు కట్ట వద్దనున్న బ్రహ్మకుమారి ఆశ్రమంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించు - కోవడం జరిగిందన్నారు. వందలాది సంవత్సరాల నుంచి భారతదేశంలో ఇంతమంచి సాధన ఉందని, అయితే ఎంతమంది భారతీయులు దీనిని ప్రతిరోజు సాధన చేస్తున్నారు అనే ప్రశ్న వేసుకోవాలని, తాను రోజు యోగా చేస్తానని, క్రికెట్ ఆడతానని, క్రీడలు ఆడకపోయినా రోజు వ్యాయామాలు, యోగా చేస్తానన్నారు. తాను ఒక ఐఏఎస్ అధికారిగా, జిల్లా కలెక్టర్ గా రోజు కూర్చొని పనిచేయాల్సి వస్తుందని, నిలుచొని పర్యవేక్షణ చేయాల్సి వస్తుందని, జిల్లా మొత్తం తిరగాల్సి ఉంటుందని, నా ఆరోగ్యం బాగుంటే బాగా పనిచేయగలుగుతానని, తాను బాగా పనిచేస్తే ప్రభుత్వము అనుకున్నటువంటి అన్ని రకాల సాధనలు చేయగలుగు - తామన్నారు. అందరికీ కూడా వారి వారి బాధ్యతలు ఉన్నాయని, అందులో మీరు విజయవంతం కావాలంటే మీ ఆరోగ్యం బాగుండాలని, మీ ఆరోగ్యం బాగుండాలంటే యోగా అనేది చాలా ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరూ యోగ చేయాలన్నారు. వచ్చే కార్యక్రమం నుంచి తాను కుటుంబ సభ్యులతో వస్తానని, అధికారులు కూడా వారి కుటుంబ సభ్యులతో రావాలని, కుటుంబంతో కలిసి యోగా చేయడం ఎంతో ముఖ్యమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న యోగా మాసాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారుల చేత యోగా మాస్టర్ యోగా ఆసనాలు వేయించారు.

– ఈ కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్ఓ డా.ఈబి.దేవి, డిఆర్డిఏ పిడి శైలజ, డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బుక్కరాయసముద్రం తహసీల్దార్ పుణ్యవతి, బ్రహ్మకుమారీ శారద, బ్రహ్మకుమారి సమూహము, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర, ఎంపీడీవో, డిఆర్డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ జయంతి సందర్బంగా పేషెంట్లుకు పండ్లు, రొట్టెలు అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 28:** అనపర్తి ఏరియా ఆసుపత్రిలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా పేషెంట్లుకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అనపర్తి మండల, అనపర్తి టౌన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందమూరి 101వ జయంతి ఉత్సవాల్లో నివాళులర్పించిన నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 28:** బిక్కవోలు మండలం బిక్కవోలులో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి,డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్బంగా వారి విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, బిక్కవోలు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 28:** ద్వారపూడి గ్రామంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా యాత్ర బీజేపీ మండల అధ్యక్షుడు పాలిక రమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద నుండి ఎన్ సీ సీ విద్యార్థులు కూటమి నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీది వీధి తిరుగుతూ భారత్ మాతాకీ జై అంటూ వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గం కోకన్వీనర్ కంకటాల మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ పహల్గమ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారతభూమి పై దాడి చేస్తే పర్యావసానం ఎలా ఉంటుందో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లోని 11 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి, ముఖ్యమైన ఉగ్రవాదులను అంతమొందించి భారత ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్ " ద్వారా అద్భుతమైన విజయంతో ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియచేశాం అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ కోట్లాది మంది భారతీయుల మనోభావాలకు ప్రతీక ఇది మన సైన్యం సాధించిన ఘనవిజయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు బి.విజయజ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయుడు భ్రమరాంబ, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రాయి వీర్రాజు, మానవతా సంస్థ అధ్యక్షులు పల్లా సన్యాసిరావు, డాక్టర్ నాయుడు, తెల్లాకుల శివప్రసాద్, టేకి వి. వి. సత్యనారాయణ, ఎన్ సి సి విద్యార్థులు అడబాల బుల్లబ్బులు, పాలిక రమణ, వాకచర్ల నాగ భాస్కరరావు, ఎక్కల వెంకటేశ్వరరావు, బొండాడ గిరిబాబు, బొండాడ రాము, కోటా లక్ష్మణ్, వెలిశెట్టి బుచ్చిబాబు, కొచ్చర్లకోట శేషుబాబు, భ్రమరాంబ విజయ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోండి-డివిజనల్ సూపరింటెండెంట్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 28:** పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రపురం పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ పి కామేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ ఇచ్చిన ఆదేశాల మేరకు బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ నెంబర్ అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. ఎన్పిసిఐ లింక్డ్ ఖాతాలు ఓపెన్ చేసేందుకు మే 29 నుండి జూన్ 4 వ తేదీ వరకూ ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నామని చెప్పారు. సచివాలయలు ముఖ్య కూడళ్లలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా వచ్చే నగదును ఖాతాదారులు సులభంగా నగదు పొందువచ్చని అన్నారు. మంగళవారం మండపేట పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్మాస్టర్ ఎంవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోస్ట్మాస్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కేవలం 200 రూపాయలు చెల్లించి ఎన్సీపీఏ లింకుడు ఖాతాలు ఓపెన్ చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా వచ్చే నగదు ఖాతాదారులు సులువుగా పొందవచ్చని అన్నారు. ఎన్ సీ పీ ఐ లింక్డ్ ఖాతాలు ప్రతి ఒక్కరూ ఓపెన్ చేసుకోవాలని ఆయన కోరారు. మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐపిబి మేనేజర్ రాజేంద్రనాయుడు మాట్లాడుతూ రాజమండ్రి డివిజనల్ సూపరింటెండెంట్ కే.శేషారావు ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలో ముఖ్య అధికారులను కలుస్తూ ఆధార్ అనుసంధాన ఖాతాల ప్రత్యేక క్యాంపు లపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. మండపేట మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు మండపేట ఎంపీడీవో సత్యనారాయణ లను కలిసి వారికి ఈ ప్రత్యేక క్యాంపు లపై వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు కె.వి నారాయణరావు (బాబీ), కొండపల్లి సూర్యనారాయణ, ఎండిఎం షరీఫ్, జి వెంకటరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎం అనూష తదితరులు పాల్గొన్నారు.

## చుండ్రు ఆద్వర్యంలో
# ఘనంగా ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 28:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని మండపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ అన్నారు. ఎన్.టి.ఆర్ 102వ జయంతి వేడుకలను మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళి ఎన్.టి.ఆర్ జంక్షన్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుండ్రు శ్రీ వర ప్రకాష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్.టి.ఆర్ దేనని అన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండపేట పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వల్లూరి ఇందిరా రాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కుక్కల రామారావు, మండపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు వేగుళ్ళ ఓంతేజ, 12వార్డు కౌన్సిలర్ మలసాని సీత మహలక్ష్మీ, 15వార్డు కౌన్సిలర్ గ్రంధి వీర వెంకట శ్రీనివాస్, 17వార్డు కౌన్సిలర్ కాళ్ళకూరి స్వరాజ్య భవాని, జొన్నపల్లి సూర్యారావు, మల్లిపూడి గణేష్, కొవ్వాడ అప్పన్న బాబు, శిరంగి ఈశ్వరరావు, పెదపాటి సత్తిబాబు, కురసాల వీర వెంకట సత్య నారాయణ, షేక్ ఇబ్రహీం, వేగుళ్ళ రామ్మోహన్, గనిశెట్టి బాబి, వేముల శ్రీరామ్ మూర్తి, ఎమ్.సూర్య ప్రకాష్, పాలచర్ల శీరిష్, బండి గోవిందు, కడియాల గోవిందు, అల్లూరి రామకృష్ణ చౌదరి, వల్లూరి రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు టీటీడీ చైర్మన్ కు ఆహ్వానం



**అంకుశం న్యూస్ తిరుమల మే 28:** జూన్ 2 నుండి 10వ తేది వరకు నిర్వహించనున్న తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు బుధవారం ఆలయ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ కు అర్చకులు వేద ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో ఎన్టీఆర్
# చిరస్థాయిగా నిలిచిపోయారు





**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**ఎన్టీఆర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే,28:** తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోతాడని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు బుధవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రతి పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన సూచించారు. ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సామాజిక న్యాయం,వికేంద్రీకరణ మరియు ప్రజా-కేంద్రీకృత పరిపాలన,అన్నిటికంటే ముఖ్యంగా పేదలందరికీ పక్కఇళ్ళ నిర్మాణం,రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక మార్గదర్శక సంక్షేమ పథకాలకు ఎన్టిఆర్ శ్రీకారం చుట్టారు.అంతేగాక తెలుగు జాతి గౌరవాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళడంలో ఎన్టి రామారావు ఎంతో కృషి చేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలో హిందూపురం నియోజకవర్గం లో పలు పర్యాయాలు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నాడని తెలిపారు. తండ్రి ఆస్తిలో మహిళలకు హక్కు ఉండే విధంగా కృషి చేశాడు. తెలిపారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత అతనికి దక్కింది. పట్వారి వ్యవస్థను రద్దు చేశాడు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు మంచి పరిపాలన దక్షుడని పేర్కొన్నారు తెలుగు భాష పైన మంచి పట్టు కలిగిన వ్యక్తిని కొని ఆడారు 1983లో టిడిపి పార్టీ స్థాపించి కొద్ది నెలల్లోని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాడని పేర్కొన్నారు సాంఘిక వసతి గృహాలను, గురుకులాలను ప్రవేశపెట్టిన మహనీయుడని తెలిపారు ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించింది. అంతకుమునుపు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, సోము కోటి ఆది, వై శ్రీనివాసులు, నారాయణ, శంకర, ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో వైభవంగా
# పరిటాల సునీత జన్మదిన వేడుకలు















**మహానాడు వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలిపిన వేలాది మంది అభిమానులు**

**శ్రీరామ్ ద్వారా స్వీట్ తినిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**మంత్రులు, సహచర ఎమ్మెల్యేల శుభాకాంక్షల వెల్లువ**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 28:** కడప గడపలో అనంత ఆడబిడ్డ.. పరిటాల వారికోడలు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కడపలో మహానాడు జరుగుతున్న నేపథ్యంలో ఆమె రెండు రోజులుగా అక్కడే ఉంటున్నారు. బుధవారం ఎమ్మెల్యే సునీత జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో తరలివచ్చిన అభిమానుల మధ్య జరిగాయి. ముందుగా ఉదయం ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్.. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఉదయం 7.30 గంటల నుంచి 9.30వరకు విడిది కేంద్రంవద్ద అభిమానుల తాకిడి కనిపించింది. అనంతపురం జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పరిటాల అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఊహించని స్థాయిలో అభిమానులు రావడంతో కాసేపు అదుపు చేయలేని పరిస్థితి వచ్చింది. ఎమ్మెల్యే సునీతను కలిసేందుకు పోటీ పడ్డారు. ఆ తర్వాత మహానాడు వేదిక పై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే సునీత సీఎం ఆశీస్సులు తీసుకున్నారు. స్వీట్ తీసుకుని పరిటాల శ్రీరామ్ చేతుల మీద ఎమ్మెల్యే సునీతకు తినిపించారు. ఈ సన్నివేశాన్ని చూసిన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు కేకలు వేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని కలిశారు. ఆయన ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికగానే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, టీడీపీ అధ్యక్షులు పల్లా, రాష్ట్ర మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆనం, భరత్, అచ్చన్నాయుడు సచహర ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున కలిసి ఎమ్మెల్యే సునీతకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంత మంది మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంత పెద్ద కుటుంబాన్ని నాకు అందించిన తన భర్త పరిటాల రవీంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే అభిమానం తన బిడ్డ శ్రీరామ్ పై చూపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె ఒకింత ఉద్వేగంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు...

## స్విమ్స్ లో నిర్మాణంలో ఉన్న
# భవనాలను పరిశీలించిన టీటీడీ ఈవో శ్యామల రావు





**అంకుశం న్యూస్ తిరుపతి మే 28:** స్విమ్స్ లో నిర్మాణంలో ఉన్న భవనాలను టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ముందుగా రోగుల సహాయక వసతి గృహంలోని రోగులు వేచియుండే గదులు, భోజనశాల, మరుగుదొడ్లను పరిశీలించారు. అక్కడే వున్న రోగులతో అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. స్విమ్స్ అందిస్తున్న వైద్య సేవలపై రోగులు సంతోషం వ్యక్తం చేశారు. రోగులు ఏ ప్రాంతం నుండి వచ్చారు, ఎలాంటి వైద్యం కోసం వచ్చారు తదితర విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్డియాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, సిటి సర్జరీ తదితర వైద్య సేవల కోసం నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనంలో ఏ ఏ శాఖను ఏర్పాటు చేస్తారు, సదరు శాఖను నూతన భవనంలోకి తరలిస్తే, అప్పటి వరకు ఉన్న పాత భవనాన్ని ఏ శాఖకు కేటాయిస్తారనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించా - లన్నారు. ఇన్ పేసెంట్స్ రినోవేషన్ బ్లాక్ ను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటు తర్వాత సెంట్రల్ కిచెన్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ భవనాలను, స్విమ్స్ శ్రీ పద్మావతీ ఆసుపత్రిని, నిర్మాణంలోని క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్ , స్టాఫ్ క్వార్ట్స్ ను, శ్రీపద్మావతీ చిన్నపిల్లల హృదయాలయం భవనాలను పరిశీలించారు. నిర్మాణంలోని భవనాలు, మౌళిక సదుపాయాలు, పరికరాల వివరాలు, తదితర అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేసి నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ ప్రొ. ఆర్వీ కుమార్, మెడికల్ సూపరింటెండ్ డా. రామ్, సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈలు వెంకటేశ్వర్లు,మనోహరం తదితర అధికారులు పాల్గొన్నారు.

## అనంత నగరంలో ఘనంగా
## ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**ఆర్ట్స్ కళాశాల, జడ్పీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద వేడుకలు**



**అంకుశం న్యూస్ అనంతపురం మే 28:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత కేక్ కట్ చేసే సంబరాలు చేసుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడని తెలుగుజాతి ఉన్నంతవరకు ఆయన పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు దశాదిశ నిర్దేశించిందని అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత ప్రజాభిమానం చొరగొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు సరిపూటి సూర్యనారాయణ, టిడిపి యువనాయకులు సుందర్, బోయపాటి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, క్లస్టర్ ఇన్చార్జులు గోపాల్ గౌడ్, వన్నూరప్ప, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, బిసి సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, బోయ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకుల భక్తవత్సలం నాయుడు, రూపనుగుడి రవి రాయల్, హేమంత్ గౌడ్, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, బోయపాటి బాలప్ప, మనోహర్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్ నాయుడు, రామకృష్ణ, డాక్టర్ హరి, జయరాం నాయక్, శ్రీదేవి, డిష్ గోపాల్, ఎన్బికె నారాయణస్వామి, డిష్ గోపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్

**ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు**

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**





**అంకుశం న్యూస్ అనంతపురం, మే 28 :** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అన్నారు. తాను ఎన్టీఆర్ నటించిన అడవి రాముడు, పాతాళ భైరవి, ఎన్టీఆర్ సినిమాలు చూడాలనుకుంటున్నానన్నారు. కర్ణాటక అంటే రాజ్ కుమార్, ఏపీ అంటే ఎన్టీఆర్, తమిళనాడు అంటే ఎంజీఆర్ అని అందరూ అనుకునే వాళ్ళం అన్నారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముడు అంటే ఎన్టీఆర్ బొమ్మ నిలిచిపోతుందన్నారు. మేధావిగా ఆలోచించి తాలూకాల నుంచి మండలాలను ఏర్పాటు చేశారని, కొట్టాలలో నివసించే వారికి ఎన్టీఆర్ ఇల్లు కట్టించారని, పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు
- ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కుల్లాయప్ప, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డీసి మల్లికార్జునుడు, డ్వామా పిడి సలిం భాష, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆర్అండ్బి ఎస్ఈ రాజగోపాల్, డివిఈఓ వెంకటరమణనాయక్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా పరిషత్ సీఈవో రామసుబ్బయ్య, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఎడి ఫిరోజ్ ఖాన్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు హరికుమార్, బ్రహ్మయ్య, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.